



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

బుధవారం 22 అక్టోబర్ 2025 - పేజీలు 8





## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాగి కోటేశ్వరరావు ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న కన్నా లక్ష్మీనారాయణ

**నకరికల్లు మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం లోని నకరికల్లు మండలం చల్లగుండ్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాగి కోటేశ్వరరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు సత్తనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గతంలో సాగి కోటేశ్వరావు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా మండల సొసైటీ అధ్యక్షులు గా నకరికల్లు మండల తొలి మండల ప్రెసిడెంట్ గా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవ చేశారని నకరికల్లు మండల ఈవిధ గ్రామాలలో ఆపదలో ఉన్న వారిని ఎందరినో ఆదుకున్నాడు నాయకుడు సాగి కోటేశ్వరావుని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సాగి శ్రీనివాసరావు,రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి బాజీ చౌదరి, మండల పార్టీ అధ్యక్షుడు వేల్పుల ఆవులరాజు ఈ విధంగా హెూదాలలో ఉన్న కూటమి నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం.. తొలి అడుగు

నేటి నుంచి నెల రోజుల పుణ్య యాత్ర ప్రారంభం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

✦ జ్యోతిష్య శాస్త్రంలో, హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసంగా కీర్తించబడే 'కార్తీక మాసం' నేటి నుంచే (కార్తీక శుద్ధ పాడ్యమి) ప్రారంభమైంది. నెల రోజుల పాటు భక్తుల జీవితాల్లో ఆధ్యాత్మిక కాంతులను నింపుతూ, హరిహరుల (శివ కేశవుల) కృపను ప్రసాదించే ఈ పుణ్యకాలం మొదలైంది.

✦ పురాణాల ప్రకారం, కార్తీక మాసం అంటే కేవలం వ్రతాలు, పూజలు మాత్రమే కాదు. "న కార్తీక నమో మాసః" (కార్తీక మాసానికి సమానమైన మాసం లేదు) అని స్కంద పురాణం దీని గొప్పదనాన్ని చాటింది. ఈ మాసంలో చేసే చిన్న పుణ్యకార్యం కూడా అనంతమైన ఫలితాలను ఇస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

?తొలి రోజు ప్రత్యేకత: దీపారాధన, స్నాన మహత్యం

?కార్తీక మాసంలో ప్రతి రోజు విశిష్టమైనదే అయినప్పటికీ, మొదటి రోజున పాటించాల్సిన నియమాలు, ఆచారాలు చాలా ముఖ్యమైనవి.

**1. కార్తీక స్నాన సంకల్పం:**

మాసం మొదటి రోజున, భక్తులు సూర్యోదయానికి ముందే బ్రహ్మ ముహూర్తంలో పవిత్ర నదులు, కాలువలు లేదా కనీసం ఇంట్లోని జలంతో స్నానం చేస్తారు. ఈ స్నానానికి విశేష ప్రాధాన్యత ఉంది. సూర్యుడు తులారాశిలో ప్రవేశించగానే గంగా నది సమస్త నదీ జలాలలో చేరుతుందని, శ్రీ మహావిష్ణువు సకల జలాశయాలలో వ్యాపించి ఉంటాడని పండితులు చెబుతారు. అందుకే, నేటి నుంచి నెల రోజుల పాటు చేసే నదీ స్నానం సర్వ పాపాలను హరించి, కైవల్యాన్ని ప్రసాదిస్తుందని నమ్మకం.

**2. దీపారాధనే ప్రధానం:**

కార్తీక మాసంలో ప్రధాన ఆచారం దీపారాధన. మాసం మొదటి రోజున తమ వ్రతాన్ని సంకల్పించుకున్న భక్తులు, సాయంకాలం దేవాలయాల్లో, తులసి కోట వద్ద దీపాలు వెలిగిస్తారు. అజ్ఞానమనే చీకట్లను తొలగించి, జ్ఞానమనే వెలుగును ప్రసాదించాలని కోరుతూ ఈ దీపాలను సమర్పిస్తారు. ఆవు నెయ్యి లేదా నువ్వుల నూనెతో దీపం వెలిగించడం శుభప్రదంగా భావిస్తారు.

**3. తొలి అధ్యాయం పారాయణం:**

ఈ మాసంలో ప్రతి రోజూ కార్తీక పురాణం లేదా కార్తీక మహాత్మ్యం చదవడం ఆనవాయితీ. మొదటి రోజున పురాణంలోని తొలి అధ్యాయాన్ని పఠిస్తారు. ఈ అధ్యాయంలో జనక మహారాజు వశిష్ట మహర్షిని కార్తీక వ్రత మహత్యాన్ని గురించి అడగడం, ఆయన దానికి వివరణ ఇవ్వడం ప్రధానాంశాలుగా ఉంటాయి. ఈ పురాణ శ్రవణం వ్రతానికి పటిష్టమైన పునాదిగా భావిస్తారు.

**4. హరిహరారాధన:**

కార్తీక మాసం శివకేశవులకు ఇద్దరికీ ప్రీతికరమైనది. ఈ రోజు నుంచి ఆలయాలలో రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చనలతో శివుడిని, తులసి పూజ, విష్ణు సహస్రనామ

# ఘనంగా

## మంగళగిరి 6వ బెటాలియన్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

# పోలీసు అమర దినోత్సవ వేడుకలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం పణంగా పెడుతున్న పోలీసులు అంటే ఎనలేని గౌరవం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం జరిగిన%జ%పోలీస్ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో అమర వీరులకు నివాళులు అర్పించిన ఆయన ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని కోరుకుంటున్నానని, ప్రస్తుత సంవత్సరం విధినిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారనీ, వీరికి నివాళులు అర్పిస్తున్నానీ, వారి కుటుంబాలకు అండగా ఉండటంతో పాటు వారి కుటుంబాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

మీరు చేసేది కేవలం ఉద్యోగం కాదు..మీరు చేసేది నిస్వార్థ సేవ. సమాజంలో అలజడులు ఉంటే పెట్టుబడులు రావనీ,అందుకే నేను ఎప్పుడూ లా అండ్ ఆర్డర్ పై ఖచ్చితంగా ఉంటానన్నారు. పెట్టుబడులు పెట్టే వారు తమ పెట్టుబడులకు రక్షణ కోరుకుంటారనీ,పెట్టుబడులు పెడితే ఇబ్బంది ఉండదన్న నమ్మకం ఉంది కాబట్టే గూగుల్ సంస్థ వచ్చిందన్నారు. 15 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడి వచ్చింది అన్న ఆయన,ఏఐ డేటా విశాఖకు వచ్చిందనీ తెలిపారు.ఎపి పోలీసులు అంటే ఒక బ్రాండ్ అని,ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం ను అణిచివేయడంలో వీరు ఎంతో పేరు తెచ్చుకున్నారు అని, విధుల కోసం కుటుంబాలు వదిలి వస్తున్న మీకు, సంతోషాలను త్యాగం చేస్తున్న మీ కుటుంబాలకు నమస్కారాలు చెపుతున్నా అని పోలీసులను కొనియాడారు. నేరాల తీరు మారుతోంది, క్రిమినల్స్ అప్ డేట్ అవుతున్నారు అని, వారినీ ఆటకట్టించాలంటే మీరు మరింతగా అప్ డేటెడ్ వెర్షన్ తో ఉండాలన్నారు. అందుకే సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం అని, సిసి టీవీ కెమేరాలు, డ్రోన్లు,



ఫోన్ సిగ్నళ్లు, గూగుల్ టేకవుట్లు, ఇలా టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. అప్పుడే ఎటువంటి నేరస్తుడిని అయినా పట్టుకోవచ్చు అని సూచించారు. ఎవరు ఎక్కడ ఏ తప్పు చేసినా రికార్డెడ్‌గా పట్టుకోవచ్చు అని, డ్రోన్లతో గంజాయి పంటను గుర్తించి ధ్వంసం చేస్తున్నారనీ,స్మగ్లింగ్‌ను అరికడుతున్నారన్నారు.

మిగతా 3లో







# పోలీసు కుటుంబాలకు అన్ని విధాలుగా రక్షణగా ఉంటాం

## హెూం మంత్రి వంగలపూడి అనిత



**గుంటూరు జిల్లా నేటి నపత్రిక సూర్య బ్యూరో:** రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం వేక పై ప్రసంగించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, వేదికపై ఆసీనులైన రాష్ట్ర డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐ.పి.ఎస్. కి, ఇతర ప్రముఖులకు, పోలీస్ కుటుంబ సభ్యులకు, మీడియా మిత్రులకు, నా సోదర సోదరీమణులైన సమస్త పోలీస్ సిబ్బందికి నా హృదయపూర్వక నమస్కారాలు.త్యాగం: పోలీస్ ధైర్యానికి ప్రతీకఈ రోజు కేవలం ఒక సంస్మరణ నం కాదు. ఇ దేశ భద్రతకు మరియు ప్రజా రక్షణకు పోలీస్ వ్యవస్థ చేసిన అపూర్వ త్యాగానికి చిహ్నమైన పవిత్రమైన రోజు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని అత్యంత క్లిష్ట వాతావరణంలో మంచు పర్వతాల మధ్య చైనా దురాక్రమణదారులను ఎదుర్కొని వీరమరణం పొంన ఆ 10 మం కేంద్ర సాయుధ పోలీసు అమరవీరుల స్ఫూర్తిని ఈ రోజు మనం గుర్తు చేసుకుంటున్నాం.మన పోలీస్ సోదరసోదరీమణులు ప్రతిజ్ఞ చేసిన రోజునే తమ జీవితాలను దేశానికి అంకితం చేశారు. ప్రతి పౌరుడు నిశ్చింతగా నిద్రపోవడానికి, ప్రతి కుటుంబం సురక్షితంగా జీవించడానికి గల ఏకైక కారణం'పోలీస్ ఉన్నారు' అనే ఆ భరోసా! ఆ నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యతలో భాగంగానే, మీరు కుటుంబ బంధాలకు అతీతంగా, సమాజ శ్రేయస్సునే ప్రథమ కర్తవ్యంగా భావించి నిరంతరం పోరాడుతున్నారు.మీ త్యాగాలు వెలకట్టలేనివి. ఖి నిర్వహణలో దేశవ్యాప్తంగా అమరులైన మరియు రాష్ట్రంలో ఈ ఏడా నేలకొరిగిన వీరులకు మనమంతా శ్రద్ధాంజలి ఘటిద్దాం. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని హామీ ఇస్తున్నాను.ప్రజా భద్రత – ప్రభుత్వ లక్ష్యం:మన ప్రభుత్వం ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన, సురక్షితమైన పాలన అంంచడానికి కట్టుబడి ఉం. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరాటంకంగా ప్రజలకు చేరుకోవాలంటే, అంతర్గత భద్రత పటిష్టంగా ఉండాలి. ఆ భద్రతా కవచంగా నిలిచింది మన పోలీస్ శాఖే. మీరు ప్రజా సన్నిహితం, సేవాతత్వం అనే మానవీయ కోణాన్ని విధుల్లో మమేకం చేసుకోవడం ద్వారా ప్రజలలో ఆదరణ, గౌరవం పెంపొందించుకోవడమే కాకుండా ప్రభుత్వానికి సైతం మంచి పేరు తెచ్చిపెడుతున్నారు అన్నారు.

అనంతరం పలు వివరాలను వివరించారు."శక్తి" రక్షణ కవచం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా బాలికలు, మహిళల భద్రతకు "శక్తి యాప్" మరియు "శక్తి టీమ్‌లను" ఏర్పాటు చేసాము. రాష్ట్రంలో మహిళలపై వేధింపులు, ఆగడాలకు పాల్పడాలన్న ఆలోచనకే భయపడే పరిస్థితులు తీసుకువస్తున్నాము.డ్రగ్స్ దందాపై "ఈగిల్" నిఘా: మాదకద్రవ్య రహిత రాష్ట్రం కోసం "ఈగిల్" ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి గంజాయి, మత్తుపదార్థాల ఉత్పత్తి, రవాణా, వినియోగం వంటి ప్రక్రియలపై కఠిన చర్యలు తీసుకుంటున్నాము.ఆపరేషన్ ట్రేస్: అదృశ్యమైన బాలికలను గుర్తించేందుకు చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌లో ఒక్క నెలలోనే 670 మంది బాలికలను గుర్తించి కుటుంబాలకు అప్పగించారు.ఆపరేషన్ సేఫ్: విద్యార్థులను మాదకద్రవ్యాల బారినుండి రక్షించేందుకు విద్యాసంస్థల పరిధిలో డ్రైవ్ నిర్వహించి 25,807 కేసులు నమోదు చేసి ?40.62 లక్షల జరిమానా విధించారు.మావోయిస్ట్ రహిత రాష్ట్రం:మావోయిజంపై మనం సాధించిన విజయం ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం. ప్రజలు మావోయిస్టులకు వ్యతిరేకంగా నిలబడడం మన నైతిక విజయంగా భావిస్తున్నాను.విపత్తు నిర్వహణ: తుఫానులు, వరదలు వంటి విపత్తుల సమయంలో ముందస్తు చర్యలతో ప్రాణ నష్టం జరగకుండా కాపాడగగారు. పోలీస్ సంక్షేమం ఆధునీకరణలో ప్రభుత్వ నిబద్ధత: పోలీస్ సిబ్బంది మెరుగైన మౌక సదుపాయాలు, సంక్షేమం అవసరం. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు పోలీస్ బలోపేతానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.మానవ వనరుల బలోపేతం: 6,100 పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు పూర్తిచేశాము. దీని ద్వారా పని ఒత్తిడి తగ్గింది.?1 కోటి బీమా: విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు ?1 కోటి బీమా సౌకర్యం కల్పించారు.గ్రూప్ పర్సనల్ **యాక్సిడెంటల్ ఇన్స్యూరెన్స్:** కానిస్టేబుల్ నుండి డీజీపీ వరకు 20 లక్షల నుండి 45 లక్షల వరకు, హెూం గార్డులకు ?10 లక్షల వరకు బీమా సౌకర్యం ఉంది.కారుణ్య నియామక ప్రోత్సాహం:సర్వీసులో మరణించిన పోలీస్ కుటుంబాలకు అర్హులైన వారికి కారుణ్య నియామకం కల్పిస్తున్నారు.

నూతన ఆధునిక పోలీస్ స్టేషన్లు, సాంకేతిక పరిజ్ఞానం, వాహనాలు సమకూర్చి స్మార్ట్ పోలీసింగ్‌ను బలోపేతం చేస్తున్నాము. "మీరు నిలబడితేనే రాష్ట్రం నిలబడుతుంది. మీ ధైర్యమే ప్రజల విశ్వాసం.పోలీసుల భద్రత, శ్రేయస్సుపై ఏపీ ప్రభుత్వం దృష్టిపోలీసుల భద్రతకు ఎన్డియే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుం.పోలీసుల డ్యూటీలో7 భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నాం.పోలీసుల కుటుంబాల సంక్షేమం పై దృష్టి సారించాం.విద్య, ఆరోగ్య, హౌసింగ్‌లో సౌకర్యాలు కల్పిస్తున్నాం.పోలీస్ అంటే కేవలం ఉద్యోగం కాదు అ ఒక ప్యాషన్, ఒక బాధ్యత.సమాజానికి సేవ చేయాలనే తపన. నేటి యువతలో పోలీస్ ఉద్యోగాలపై అమితమైన ఆసక్తి పెరిగింది.ఊరూరా యువత పోలీస్ పరీక్షల కోసం శ్రమిస్తున్నారు. పోలీస్ ఉద్యోగం సాధించి, సమాజానికి సేవ చేయాలని లక్ష్యం పెట్టుకుంటున్నారు. మహిళలూ ఇదే విధంగా పోలీస్ సేవలోకి అడుగుపెడుతున్నారు, ఇది గర్వించదగిన విషయం. పోలీసు శాఖ బలోపేతానికి ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోం. ఉద్యోగావకాశాలు కల్పించడంలో, శిక్షణలో, వసతుల్లో మెరుగుదల తీసుకొస్తోం. నూతన టెక్నాలజీ, ఆధునిక వాహనాలు, సదుపాయాలు అంస్తున్న. గత వైసీపీ ప్రభుత్వంలో పోలీసులకు కనీస సౌకర్యాల లేవు. వైసీపీ సర్కార్ లో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరొకసారి మన పోలీస్ అమర వీరుల మహెూన్నత త్యాగాలను మననం చేసుకుని వారు అందించిన స్ఫూర్తితో భవిష్యత్తు తరాలు గర్వపడే విధంగా మన పోలీస్ వ్యవస్థను ముందుకు తీసుకెళ్లాం.

# తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

## రాష్ట్ర హెూం మంత్రి అనిత వంగలపూడి

**అమరావతి, అక్టోబరు 21:** నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం దార్కానిపాడు గ్రామంలో హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించినట్లు రాష్ట్ర హెూం %ు% విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత వంగలపూడి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర పురపాలక %ు% పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలసి ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ సమగ్ర దర్యాప్తుకు ఆదేశించడం జరిగిందన్నారు. ఇదే విషయంపై నేడు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమగ్రంగా చర్చించి బాదిత కుటుంబానికి పరిహారాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ ఘటనలో మరణించిన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదు పరిహారాన్ని ప్రకటించారన్నారు. వారి ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమి, రూ.5 లక్షల చొప్పున ఫిక్సుడ్ డిపాటిజ్ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఆ ఇద్దరు పిల్లలను చదివించే బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ పవన్, భార్గవ్ లకు కూడా ప్రభుత్వం పరిహారం ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు. మృతుని సొంత తమ్ముడైన పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని ఆమె తెలిపారు. అదే విధంగా భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఈ హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, విచారణ వేగవంతంగా జరిగేందుకై ప్రత్యేక పీపీని నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఈ హత్యకు కారణమైన నిందితునికి ఎట్టి పరిస్థితిల్లోనూ బెయిల్ రాకుండా చూడాలని, కఠినంగా శిక్షించేందుకు సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాదికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఈ సంఘటనను రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణిస్తూ వెంటనే రాష్ట్ర స్థాయి కమిటినీ ఏర్పాటు చేయడం జరిగిందని, అందుతో తాను, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా. పి. నారాయణ, తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మరియు కందుకూరి శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సభ్యులగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ కమిటీ సభ్యులు హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి, ప్రభుత్వ పక్షాన పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఘటనకు కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరుగుతుందని భరోసా ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు.

# రేపు యూఏఈకి సీఎం చంద్రబాబు

**పెట్టుబడుల సాధనకు ముఖ్యమంత్రి మూడు రోజుల పర్యటన**

**పారిశ్రామిక వేత్తలతో రోడ్ షో, తెలుగు డయాస్పొరా సమావేశాల్లో పాల్గొననున్న చంద్రబాబు**

**విశాఖ సమ్మిట్‌కు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించనన్న ముఖ్యమంత్రి**

**యూఏఈలో పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ**

**3 రోజుల్లో 25 సమావేశాల్లో పాల్గొననున్న సీఎం చంద్రబాబు**



**అమరావతి, అక్టోబరు 21:-** విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుకు దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ ప్రతినిధుల్ని ఆహ్వానిస్తోంది. ఈ మేరకు సింగపూర్ దేశంలో గతంలో పర్యటించిన ముఖ్యమంత్రి బృందం.. ఇప్పుడు యూఏఈకి వెళ్లనుంది. నవంబరు 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం సీఎం దుబాయ్ లో రోడ్ షో నిర్వహించనున్నారు. అలాగే పర్యటన చివరి రోజున దుబాయ్ లో %ుూ్రా చీ=ు% ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని దుబాయ్ సహా వివిధ దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, కంపెనీలను, ప్రభుత్వ ప్రతినిధులను విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సుకు ముఖ్యమంత్రి ఆహ్వానించనున్నారు. 22 తేదీన ఉదయం హైదరాబాద్ కు 10 గంటలకు చేరుకుని... అక్కడి నుంచి నేరుగా దుబాయ్ కు వెళ్లనున్నారు. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకుంటారు. దుబాయ్ చేరుకున్న తొలి రోజు నుంచే ముఖ్యమంత్రి వివిధ పారిశ్రామిక వేత్తలతో భేటీలు నిర్వహించనున్నారు. సీఎం పర్యటించే మూడు రోజుల్లో వీలైనంత మంది పారిశ్రామికవేత్తలను కలిసేలా యూఏఈ పర్యటన ఉండబోతోంది. ప్రభుత్వ ప్రతినిధులతో 3, పారిశ్రామిక వేత్తలతో 14 వన్ టు వన్, రౌండ్ టేబుల్ సమావేశాలు, 2 సైట్ విజిట్స్ 2, మీడియా ఇంటర్వ్యూలు 2, సీఐఐ పీఎస్ రోడ్ షో 1, తెలుగు డయాస్పోరా 1 సహా మొత్తం మూడు రోజుల పాటు 25 సమావేశాల్లో పాల్గొననున్నారు. ఇక ప్రతి రోజూ ఐదారు సమావేశాలు ఉండేలా ముఖ్యమంత్రి యూఏఈ పర్యటన ఉండబోతోంది.

***తొలిరోజు పర్యటనిలా...***

తొలిరోజు పర్యటనలో భాగంగా 22వ తేదీన ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూథా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం అవుతారు. వీరితో వన్ టు వన్ సమావేశాలు నిర్వహిస్తారు. వీరితో జరిపే వేర్వేరు భేటీల్లో ఇండస్ట్రీయల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులు–షిప్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు చర్చించనున్నారు. తొలి రోజు పర్యటనలో ముఖ్యమంత్రి బృందం పలు ప్రాంతాలను సందర్శించనుంది. మ్యూజియం సందర్శనలో భాగంగా జర్నీ టూ 2071 థీమ్ తో ఉండే స్పేస్ ట్రావెల్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను సీఎం పరిశీలిస్తారు. అలాగే ఇదే మ్యూజియంలో ఏర్పాటు చేసిన భవిష్యత్ టెక్నాలజీ సొల్యూషన్స్ అనే అంశంపైనా సీఎం అధ్యయనం చేయనున్నారు. ఇక రాత్రికి సీఐఐ భాగస్వామ్య సదస్సుకు సంబంధించిన రోడ్ షోకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. ఈ రోడ్ షోలో పాల్గొని వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరనున్నారు. అలాగే విశాఖలో వచ్చే నెల 14,15వ తేదీల్లో జరగబోయే పెట్టుబడుల సదస్సుకు ఆహ్వానించనున్నారు. చంద్రబాబుతో పాటు మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి, సీఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఏపీ ఇడిబి సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రిరెడ్డి దుబాయ్ పర్యటనలో పాల్గొననున్నారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

అడవుల్లో డ్రోన్లు ఎగరేసి ఎర్ర చందనం దొంగలను కట్టడి చేస్తున్నామని,నేరస్తులు ఇంటలిజెంట్ క్రైస్ చేస్తున్నారు అని,వారి కంటే ఒక అడుగు ముందుండాలన్నారు. నక్సలిజం చూశాం. కొంత మంది మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారనీ,డబ్బుల కోసం రౌడీయిజం చేసి ముఠాలుగా మారారనీ, పోలీస్ అంటే సమర్ధవంతంగా ఉండాలి అని,పోలీస్ అంటే భయం ఉండాలన్నారు.అప్పుడే నేరాలు తగ్గుతాయిఅని, డీ ఫంక్ట్ అయితే వాటిని ఆసరాగా తీసుకుని నేరాలకు పాల్పడతారనీ, సమజాంలో అశాంతిని సృష్టించడానికి కొత్తకొత్త ప్రయత్నాలు చేస్తున్నారనీ, సిద్ధాంతం పేరుతో, ఆధిపత్యం కోసం, డబ్బుల కోసం నేరాలు చేసే వారు ఉన్నారుఅని, ఇలాంటి వాటిని తుల ముట్టించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేరాల కట్టడి విషయంలో పకడ్బందీగా ఉండాలని,లేకుంటే నేరాలు ఎక్కువ అవుతాయి అన్నారు. శాంతి భద్రతల విషయంలో నేను ఏనాడూ రాజీపడలేదు అని, అందుకే నాపై నక్సలైట్లు క్లైమోర్ మైన్లతో దాడి చేశారనీ గుర్తు చేశారు.ఓ దొంగ, ఓ డెకాయిట్ ఏదోక ప్రాంతానికే పరిమితమవుతారే, కానీ రాజకీయ ముసుగులో చేసే నేరాలతో సమాజంలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాంటి వాటి విషయంలో పోలీసులు మరింత కఠినంగా ఉండాలన్నారు.పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని మతాల మధ్య చిచ్చు రేపే విధంగా ప్రయత్నం చేశారనీ,దీనికి రాజకీయాన్ని జోడించే ప్రయత్నం చేశారన్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో సీసీ కెమెరాలతో వాస్తవాలు బయటపెట్టగలిగాం అని,జీడీ నెల్లూరులో అంబేద్కర్ విగ్రహాన్ని వాళ్లే తగులపెట్టి ప్రభుత్వంపై నెపాన్ని నెట్టారు అని, అంబేద్కర్ విగ్రహనికి నిప్పు పెట్టారని ఆందోళనలు వారే చేశారన్నారు కానీ వాస్తవాలను బయట పెట్టి కుట్రను చేధించ గలిగాము అంటే అది పోలీసులు యొక్క చాకచక్యత అని కొనియాడారు. మద్యం విషయంలోనూ ఇదే తరహా కుట్రలు పన్నుతున్నారు అని ,ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, అసత్యాలను పలుకుతూ ఉన్నవు లేనట్లు చెబుతున్నారని దుయ్యబట్టారు. సోషల్ మీడియా అనేది పోలీసులకు అతి పెద్ద ఛాలెంజ్ గా మారిందని,ఇష్టానుసారంగా పోస్టులు పెడుతూ,వ్యక్తిగత పతనానికి పాల్పడుతున్నారన్నారు. సోషల్ మీడియాలో పెట్టే అసభ్యకర పోస్టుల విషయంలో చాలా మంది కుమిలిపోతున్నారు అని, శాంతి భద్రతలకంటే ఏదీ ముఖ్యం కాదనీ, ఆడబిడ్డలపై అరాచకం చేస్తే,అదే చివరి రోజు అనిపించేలా పోలీసులు కఠినంగా ఉండాలి అన్నారు. ప్రజలకు పోలీసులు అండగా ఉండాలనీ,ప్రభుత్వం పోలీసులకు అండగా ఉంటుంది అని తెలిపిన ఆయన ప్రజల సంరక్షణ కోసం ఎవరు ఎటువంటి నిర్ణయాలు తీసుకున్న వాటి కట్టుబడి ఉంటామని తెలిపారు. భవిష్యత్తులో పోలీసుల అభ్యున్నతికి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టు ఉన్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, పోలీసు ఉన్నత స్థాయి అధికారులు అమరవీరుల కుటుంబాల సభ్యులు పలు బెటానియన్లు పాల్గొన్నారు.









## కార్తీక మాసం: తొలి అడుగు

(మొదటి పేజీ తరువాయి)

పారాయణంతో శ్రీమహావిష్ణువును భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారు.

**కార్తీక మాసం తొలి అడుగు:** ఈ తొలి రోజు, ప్రతి భక్తుడు తమ మనసు, శరీరాన్ని పరిశుద్ధం చేసుకునేందుకు సంకల్పించుకునే రోజు. వ్రత నియమాలు పాటిస్తూ, దానాలు చేస్తూ, ఆధ్యాత్మిక చింతనతో ఈ నెల రోజుల పుణ్యకాలాన్ని భక్తి పారవశ్యంతో గడిపేందుకు తొలి అడుగు వేశారు. దీప కాంతులతో ఆలయాలు, ఇళ్ళు కళకళలాడుతూ ఈ దివ్యమైన మాసం గొప్పదనాన్ని నేటి నుంచే చాటుతున్నాయి.



## ఆపదలో వారికి ఎమ్మెల్యే యరపతినేని చేయూత. "జక్కుల"

**మాచవరం, మేజర్ న్యూస్:** మాచవరం మండలం రేగులగడ్డ గ్రామం, ఎస్సీ మాదిగ కాలనీ నివాసి కాటేపల్లి నరసమ్మ గుండెపోటుతో మృతి చెందింది. ఈ విషాద వార్త తెలుసుకున్న వెంటనే గురజాల నియోజకవర్గ సీనియర్ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ మృతురాలి ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులు లకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కుల కృష్ణ యాదవ్ తెలిపారు. మట్టి ఖర్చుల నిమిత్తం తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కుల కృష్ణ ఆ కుటుంబ సభ్యులకి రూ.5,000 (ఐదు వేల రూపాయలు) సాయం అందజేయమని ఆదేశించి, స్థానిక తెలుగు దేశం కూటమి నాయకుల ద్వారా ఆ మొత్తాన్ని కుటుంబ సభ్యులకు పంపించారు.

## వైద్య కళాశాల ప్రైవేటీకరణ దారుణం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ సమన్వయకర్త డాక్టర్ గజ్జల భార్గవరెడ్డి

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** పేద వర్గాలకు వైద్య విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే కోటాని ప్రభుత్వం వైద్య కళాశాలలో ప్రైవేటుపరం చేస్తోందని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి ఆరాపించారు మంగళవారంమెడికల్ కాలేజీల ప్రైవేటుకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 15వ సచివాలయం పరిధిలో 15వ, 16వ వార్డులలో సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతకాల కార్యక్రమానికి అన్ని వర్గాల నుండి విశేష స్పందన లభిస్తుం అన్నారు. వైయస్సార్సీపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వార్డులు పల్లెల్లో విస్తృతంగా పర్యటించి సంతకాల సేకరిస్తున్నామన్నారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నామన్నారు. నందిగం ఆదం, గంట ఏసుబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, కౌన్సిలర్ గంటా రమణమ్మ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి అచ్యుత శివప్రసాద్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గుంటూరు జానీ, రాష్ట్ర స్టూడెంట్స్ విభాగం జాయింట్ సెక్రెటరీ షేక్ మాబు, పల్నాడు జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు సయ్యద్ ఘోర, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తుమ్మల వెంకటేశ్వర్లు,సిరిగిరి వెంకట్రావు, గడ్డం వెంకటేశ్వర్లు, సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జలీల్, నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ నాయకులు వల్లెం నరసింహారావు, చెంచిరెడ్డి, మధు, సాయి, యర్రం లక్ష్మి, షేక్ ఖాసిం, ఈసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిలక రమణయ్య, పసుపులేటి శ్రీను, నిమ్మలపల్లి మల్లేశ్వరరావు, మగలపూరీ శీను, షేక్ నాగూర్ బాబు, మగలపురి కిరణ్, ములుపూరు చంటి, బొమ్మన పోయిన శ్రీను, బొడ్డు కోటి, ఖమ్మంపాటి సురేష్, ప్రకాష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సర్ది చెప్పడానికి వెళితే.. చావగొట్టారు

**తెనాలి, మేజర్ న్యూస్:** చిన్నపిల్లల గొడవకి సర్ది చెప్పేందుకు వెళ్లిన భార్యాభర్తలు కుటుంబ సభ్యులపై పలువురు దాడి పాల్పడిన ఘటన సోమవారం రాత్రి పట్టణంలో చోటుచేసుకుంది. స్థానిక సీఎం కాలనీలో ఆదివారం రాత్రి చిన్నపిల్లల మధ్య జరిగిన ఘర్షణ పలువురు పై దాడికి కారణమైంది. చిన్నపిల్లల ఘర్షణ పడుతుండగా సర్దు చెప్పినందుకు కొంతమంది గంజాయి మత్తులో తమపై దాడికి పాల్పడినట్లు షేక్ రెహమాన్ గౌసియా దంపతులు ఆరోపించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం రాత్రి సమయంలో రెహమాన్ ఇంటిపైకి వచ్చి కర్రలు, బీరు బాటిల్ తో దాడికి రెహమాన్ తీవ్రంగా గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు బాధితులు మీడియాకు వివరించారు. గంజాయి మత్తులో వచ్చి తమపై కుటుంబ సభ్యులపై దాడికి పాల్గొన్నట్లు బాధితులు ఆరోపించారు. తమ ప్రాంతంలో గంజాయి మత్తులో అనేక మంది దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం తెనాలిలో పెరిగిపోతుందనడానికి ఈ సంఘటన నిదర్శనమని ఆ ప్రాంత పలువురు ఆరోపిస్తున్నారు. విచ్చల విడిగా మత్తులో యువత శృతి తప్పుతున్నా నివారణ చర్యలు అంతంతమాత్రంగానే ఉన్నాయని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు. దీనిపై త్రీ టౌన్ పోలీసులను వివరణ కోరగా మద్యం మత్తులో కొందరు యువకులు దాడికి పాల్పడినట్లు చెప్పారు. ఈ సంఘటనలో ఎనిమిది మందిపై కేసు నమోదుచేసినట్లు చెప్పారు. సంఘటనపై విచారణ జరుపుతున్నామని చెప్పారు.



## ఎస్సీ బాలుర.కు దుప్పట్లు పంపిణీ.

**దుగ్గిరాల, మేజర్ న్యూస్** .దుగ్గిరాల గ్రామంలోని ఎస్సీ బాలురకు రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ మంత్రివర్యులు నారా లోకేష్ పంపిన దుప్పట్లను హాస్టల్ వార్డెన్ జీ పూర్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహ రావు పంపిణీ చేశారు. బాలుర వసతి గృహంలోని విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత శిఖరాలకు ఎదిగి మంచి భవిష్యత్తును పొందాలని ఆశించారు. విద్యార్థుల వసతిగృహాలను పరిశీలించి కార్పోరేట్ హాస్టల్స్ కు దీటుగా ఇక్కడ హాస్టల్ లో సౌకర్యాలు మెరుగుపరిచినందుకు రాష్ట్ర ఐటీ శాఖ. మంత్రివర్యులు నారా లోకేష్ కు అభినందనలు తెలిపారు

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**తెనాలి, మేజర్ న్యూస్:** మండలంలోని సోమసుందరపాలెం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేశారు. గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నరన్న సమాచరంతో ఎక్సైజ్ ఎస్ఐ ఫణికుమార్, సిబ్బంది మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. గ్రామానికి చెందిన ఉయ్యూరు శంకర్ మద్యం విక్రయిస్తున్నట్టు గుర్తించారు. అతని వద్ద నుండి 13 మద్యం సీసాలను స్వాధీనపర్చుకుని కేసు నమోదు చేశారు.

## సెల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసిన ఎస్సై తిరుపతిరావు

*మాచవరం, మేజర్ న్యూస్:* మాచవరం పోలీస్ స్టేషన్ లో పోగొట్టుకున్న 2 సెల్ ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని మాచవరం ఎస్సై తిరుపతిరావు మంగళవారం తెలిపారు. మాచవరం మండలంమొర్జంపాడు గ్రామానికి చెందిన చల్లా మణికుమార్ , వినుకొండ కి చెందిన గాలి సాయి కుమార్ లఫోన్లు సుమారు రెండు నెలల క్రితం ఈ సెల్ ఫోన్లు పోగొట్టుకున్నారు వెంటనే మాచవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై కేసు నమోదు చేసుకొని సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి సిగ్నల్స్ ఆధారంగా సెల్ఫోన్లను రికవరీ చేశామని ఎస్సై తిరుపతిరావు తెలిపారు. బాధితులకు సెల్ఫోన్ అందించిన పై వారు స్థానిక పోలీసులకు అభినందనలు తెలియజేశారు అలాగే మీ సెల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసి ఆ ఫోన్ కు సంబంధించిన వివరాలను తమకు తెలియజేయాలని ఎస్సై తిరుపతి రావు సూచించారు.



# కొండవీడు కోట అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపండి :మాజీమంత్రి ప్రత్తిపాటి

**రూ.100 కోట్ల అంచనా వ్యయంతో కొండవీడు అభివృద్ధిపై రూపొందించిన సమగ్ర నివేదికను ముఖ్యమంత్రికి అందించిన ప్రత్తిపాటి**

**యడ్లపాడు, మేజర్ న్యూస్:** ప్రఖ్యాత చారిత్రక ప్రదేశమైన కొండవీడు కోటను అభివృద్ధి చేయడంద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ఎనలేని మేలు కలుగుతుందని, టెంపుల్ టూరిజానికి మంచి కేంద్రబిందువు కాగలదని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి తెలియచేశారు. మంగళవారం సాయంత్రం ఆయన సచివాలయంలో మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిసి కొండవీడుకోట అభివృద్ధిపై చర్చించారు. రూ. 100 కోట్ల అంచనా వ్యయంతో కొండవీడు అభివృద్ధికి చేపట్టాల్సిన పలు అంశాలను పొందుపరిచిన వినతిపత్రాన్ని ప్రత్తిపాటి, ముఖ్యమంత్రికి అందించారు. ఈ సందర్భంగా గతంలో కొండవీడు కోట అభివృద్ధిపై కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసి తెలియచేసిన అంశాలను సీఎంకు ప్రత్తిపాటి వివరించారు. పర్యాటకాభివృద్ధి కోసం కేంద్రం చేపట్టిన ఎస్.ఏ.ఎస్.సీ.ఐ, స్వదేశీ దర్శన్ పథకాల్లో కొండవీడు ప్రాజెక్ట్ ను చేర్చడంలో ప్రత్యేక చొరవచూపాలని ప్రత్తిపాటి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. రాజధాని అమరావతికి చేరువలోఉన్న ప్రముఖ ప్రాంతమైన కొండవీడు ఎకో టూరిజం అభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలుస్తుందని తెలిపారు. కోట ప్రాశస్త్యం.. వైభవం.. భౌగోళిక పరిస్థితులు.. అభివృద్ధి అవకాశాలను వివరిస్తూ రూపొందించిన సమగ్ర నివేదికను ముఖ్యమంత్రికి



అందించారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నీరుగార్చి, కొండవీడును అసాంఘిక కార్యకలపాల అడ్డాగా మార్చిందని, దానివల్ల కోట ప్రాశస్త్యం,వైభవం మసకబారిందని ప్రత్తిపాటి ముఖ్యమంత్రికి తెలియచేశారు. టీడీపీ హయాంలో వేసిన ఘాట్ రోడ్డు ఇప్పటికీ చెక్కుచెదర లేదని, వైసీపీహయాంలో మొక్కుబడిగా ప్రారంభించిన పనులన్నీ కంపచెట్లు, రాళ్ల పాలయ్యాయని చెప్పారు. నియోజకవర్గ సమస్యల్ని ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించాలని, ముఖ్యంగా రైతాంగానికి మేలు చేసే ఎత్తిపోతల పథకాల సామర్థ్యం పెంపునకు సరిపడా నిధులు కేటాయించి, నియోజకవర్గంలో సాగు విస్తీర్ణం పెంపునకు సహకరించాలని ప్రత్తిపాటి సీఎంను కోరారు. నీటి లభ్యతతో నియోజకవర్గంలో ఉద్యాన పంటల సాగుపెరిగి, ఆదాయం సమకూరి రైతాంగానికి మేలు జరుగుతుందని. ఈ అంశాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## మండలంలో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ భేష్

### మండల కన్వీనర్ ప్రసాద్

**మాచవరం, మేజర్ న్యూస్** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి నాయకత్వంలో వైకాపా కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం మండలంలో జరుగుతున్నాయని వైసీపీ మండల కన్వీనర్ మద్దు ప్రసాద్ అన్నారు. మొర్జంపాడు, గోవిందపురం, గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘంటసాల సేకరణ రచ్చబండ కార్యక్రమాలు భేష్ అని అన్నారు. జెడ్పిటిసి జె శివ యాదవ్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ప్రైవేటీ కరణను వ్యతిరేకంగా వై కాపా తలపెట్టిన కార్యక్రమాలకు ప్రజల స్పందన మంచిగా ఉందని ఆయన అన్నారు. ఎంపీపీ దారం అంబులమ్మ లక్ష్మారెడ్డి మాట్లాడు తూ మండల కమిటీ, వైకాపా సీనియర్ నాయకులు, నాయకులు



కార్యకర్తల సమన్వయంతో గ్రామాల్లో ప్రజలు, మహిళలు, యువతి యువకులు, విద్యార్థులు చురుగ్గా పాల్గొనడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మండ్లపాటి చిన్న ఆంజనేయులు, వైకాపా జిల్లా కార్యదర్శి జిలుగు వెంకట నరసింహారెడ్డి, వైకాపా మండల ఉపాధ్యక్షులు చింతారెడ్డి పుల్లారెడ్డి, మాజీ సొ సైటి ప్రసిడెంట్ అంబటి కోటయ్య, కిషోర్, బ్రహ్మారెడ్డి, మండల ఎగ్జిక్యూటివ్ మెం బర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భూసార పరీక్ష వలన పర్యావరణానికి మేలు

**జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి**

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** మంగళవారం రొంపిచర్ల మండలం వడ్ల మూడి వారి పాలెం రైతు సేవ కేంద్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని రైతుల్లో విస్తరించే క్రమంలో, భూసార పరీక్షలు చేయించు కోవడం పంట దిగుబడిని పెంపొందించ డంతో పాటు పర్యావరణ రక్షణకు దోహదం చేస్తుందని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే. అమల కుమారి అన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ ( ఎన్ ఎం ఎన్ ఎఫ్) కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట డివిజన్ పరిధిలోని రొంపిచర్ల మండలం వడ్లమూడి వారి



పాలెం గ్రామంలో రైతులకు భూసార పరీక్షపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు అమల కుమారి మాట్లాడుతూ, రైతు సోదరులు రసాయన ఎరువులు, పురుగుమందులను తగ్గించి ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబిస్తే పంటల నాణ్యత పెరగడంతోపాటు ఖర్చులు తగ్గి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. అంతేకాక, భూసార పరీక్షల ద్వారా పంటలకు అవసరమైన పోషకాలు, భూమి ఆరోగ్యం గురించి సమగ్ర అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించడం ద్వారా భూమిలో జీవ పదార్థాల సమతుల్యత ఏర్పడి హరిత గృహ వాయువులు తగ్గడం, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా వంటల కేంద్రం వ్యవసాయ అధికారి . అరుణ, ఏ ఈ ఓ కరిమూన్, వి . ఏ . ఏ ప్రసన్న. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సౌజన్య, లక్ష్మి, మేరీ బేబీ రాణి తదితరులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## దీపావళి వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ దంపతులు

**వినుకొండ మేజర్ న్యూస్:** పట్టణం కొత్తపేటలో జీవీ నివాసంలో సోమవారం దీపావళి సంబరాలు నిర్వహించారు. సతీమణి లీలా వతితో కలిసి జీవీ ఆంజనేయులు దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఇంట్లో పూజలు నిర్వహించిన అనంతరం ఇంటిముందు బాణాసంచా కాల్చి ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన సంక్షేమ బాలికల గురుకుల వసతి గృహంలో చీఫ్ విప్ జీవీ దంపతులు చిన్నారులతో కలిసి బాణాసంచాలు కాల్చి దీపావళి సంబరాల్లో పాల్గొని ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో జిడిసిసి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**పల్నాడు క్రైమ్, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం-2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పోలీస్ అమరవీరుల గురించి ప్రభావవంతమైన ప్రసంగం చేశారు. వారు అమరవీరుల ప్రాణత్యాగాలను గుర్తుచేస్తూ, ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగాలు దేశ భద్రతకు మార్గదర్శకాలని పేర్కొన్నారు పోలీస్ అమరవీరులు మన దేశ రక్షణలో అమరులు. వారి త్యాగాలు మనల్ని శాశ్వతంగా ప్రేరేపిస్తాయి. ఎండా, వానా, చలికాలాలో రాత్రి-పగలు అనే తేడా లేకుండా ప్రజల ప్రాణాల కోసం పోరాడిన వీరులకు మనం శాశ్వత నివాళు




లు అర్పించాలి. వారి త్యాగాలు మన సమాజంలో శాంతి, భద్రతను బలోపేతం చేస్తాయి. ప్రతి పౌరుడూ వారి ఆదర్శాలను అనుసరించి, దేశ సేవలో పాల్గొనాలి, అని అన్నారు. అనంతరం, పోలీస్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా ప్రసంగిస్తూ పోలీస్ శాఖ దేశ భద్రతలో కీలక పాత్ర పోషిస్తోంది. అమరవీరుల త్యాగాలు మనల్ని బలపరుస్తాయి. ఈ దినోత్సవం ద్వారా వారి ఆత్మలకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను, అని అన్నారు. జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు మాట్లాడుతూ, "విధి నిర్వహణలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లను అందరూ అర్థం చేసుకోవాలి. అమరవీరుల స్ఫూర్తితో మనం ముందుకు సాగాలి, అని పిలుపునిచ్చారు.

## నరసరావుపేటలో విజన్ 2047 భారీ ర్యాలీ

**నరసరావుపేట, మేజర్న్యూస్ :** ఈ నెల 23న నరసరావుపేటలో స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలను ప్రచారం చేయడానికి కళాశాల విద్యార్థులతో భారీ బహిరంగ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో పదివేల మందికి పైగా విద్యార్థులు పాల్గొని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను ప్రజలకు తెలియజేయనున్నారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సారథ్యంలో విద్యాసంస్థల డైరెక్టర్లు ఆధ్వర్యంలో జరగనుంది నరసరావుపేట ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన సమావేశంలో విద్యాసంస్థల డైరెక్టర్లు విజన్ 2047 గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "విజన్ 2047 రాష్ట్రాన్ని 2047 నాటికి సంపన్న, ఆరోగ్యవంత, సుఖవంత రాష్ట్రంగా మార్చే లక్ష్యం. ఇది ప్రధాని నరేంద్ర మోదీ విక్సిత్ భారత్ 2047తో సమన్వయంగా పనిచేస్తుంది. జీరో పేదరికం, 100% సాక్షరత సాధించడం లక్ష్యాలు. ఏ ఐ డీప్ టెక్, ఉపాధి సృష్టి ద్వారా ఈ లక్ష్యాలను సాధిస్తాం. యువత, విద్యార్థులు ఈ ప్రక్రియలో కీలకం" అని తెలిపారు ఈ సమావేశంలో విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన ఎం ఓ ఐ ను ప్రస్తావించారు. అక్టోబర్ 14న కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం, రూ. 87,520 కోట్ల పెట్టుబడితో 1 గిగావాట్ సామర్థ్యం కలిగిన ఏ ఐ పవర్డ్ డేటా సెంటర్ స్థాపించబడనుంది. ఇది 5,000-6,000 నేరుగా, 20,000-30,000 మొత్తం ఉద్యోగాలను సృష్టిస్తుంది. "ఈ డేటా సెంటర్ విశాఖను గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. వ్యవసాయం, విద్య, ఆరోగ్య రంగాల్లో ఏ ఐ ద్వారా విప్లవాత్మక మార్పులు వస్తాయి అని ఎమ్మెల్యే వివరించారు. విద్యాసంస్థల డైరెక్టర్లు ర్యాలీకి సహకరిస్తామని, విద్యార్థులను ప్రోత్సహిస్తామని తెలిపారు.



# కూటమి వేధింపులను న్యాయపరంగా ఎదుర్కొందాం

**లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏడుకొండలు**

**పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డా. సుధీర్ భార్గవ్ రెడ్డికి చిరుసత్కారం**



**సత్తెనపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి కార్యకర్తల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తే... న్యాయ పరంగా పోరాడదామని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు, న్యాయవాది ఏడుకొండలు అన్నారు. వైఎస్సార్ సీపీ అధినేత, మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పట్టణానికి చెందిన ఏడుకొండలు పార్టీ నియోజవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడిగా ఇటీవల ఉత్తర్వులు వెలువడిన సందర్భంగా పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి పార్టీ లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా తన వంతు పాత్ర పోషిస్తానని, లీగల్ సెల్ నుంచి అన్ని విధాలా నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు. తన నియామకానికి సహక రించిన న్యాయవాదులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు, ప్రత్యేక అభినందనలు తెలి పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, సీనియర్ న్యాయవాది రాజారపు శివనాగేశ్వరరావు, న్యాయవాదులు కాశిమాల మార్కు, గుంటూరు మాణిక్యరావు, తెనాలి నవజ్యోతిబాబు, బాదినేడి శ్రీనివాసరావు, రామాంజ నేయులు తదితరులు ఉన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం- డీఎస్పీ

**తెనాలి,మేజర్‌న్యూస్,** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం తెనాలిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెనాలి చెంచుపేట లోని ఉమేష్ చంద్ర ఐపిఎస్ విగ్రహానికి తెనాలి డిఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డీఎస్పీ జనార్ధనరావు మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో జన్మించి ధైర్య సాహసాలను కనబర్చి నితినిజాయితో పనిచేసిన చదలవాడ ఉమేష్ చంద్ర సేవలు మరువలేనివన్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రాణాలర్పించారని అన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవడం మంచిదన్నారు. నేటి పోలీసులు అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో ఉమేష్ చంద్ర కుటుంబ సభ్యులు మరియు జాస్తి భుజంగేశ్వరరావు, రావెళ్ల మురళీకృష్ణ, దగ్గుబాటి బ్రహ్మయ్య, దేవ భక్తుని ఉమామహేశ్వరరావు, అయినంపూడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల పోలీస్ దినోత్సవం

**వినుకొండ మేజర్ న్యూస్:** అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని 2004 సంవత్సరంలో మావోయిస్టుల దాడిలో అమరుడైన గంట వారి పాలెం గ్రామం,శావల్యాపురం మండలానికి చెందిన కానిస్టేబుల్ 283, యాతరను వెంకట రవి కుమార్ చిన్నారి, విగ్రహానికి, వారి కుటుంబ సభ్యులతో కలిసి అమరవీరుల వారోత్సవం సందర్భంగా వినుకొండ రూరల్ సీఐ బ్రహ్మయ్య , శావల్యాపురం ఎస్ఐ మరియు పోలీసు సిబ్బంది ఘన నివాళులు అర్పించారు.

## పోలీసుల త్యాగాలు మరువలేనివి

**తెనాలి, మేజర్ న్యూస్** పోలీస్ అమర వీరులు దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి తెనాలి చెంచుపేట లోని స్వర్గీయ చదలవాడ ఉమేష్ చంద్ర విగ్రహానికి అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీసుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ ఆళ్ళమూడి ప్రభాకరరావు, ట్రస్ట్ సభ్యులు ఈపూరి ప్రేమకుమార్, దోనెపూడి మస్తాన్ రావు, చిలక సుధాకర్ యల్లమాటి కరుణాకర్, ఎస్ శ్రీనివాస్ రావులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ ఆకస్మిక దాడి

**పెదకాకాని, మేజర్‌న్యూస్:** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం సుమారు 05:00 గంటల సమయంలో పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని కొప్పురావు గ్రామం శివారులోని పాత రేకులు షెడ్డులో పేకాట ఆడుతున్నారని టాస్క్ ఫోర్స్ సిబ్బందికి రాబడిన సమాచారాన్ని %దీ జ×% అలహరీ. శ్రీనివాస్ గారి ద్వారా జిల్లా ఎస్పీ తెలియ పరిచి పెదకాకాని పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలసి రైడ్ చేసి పేకాట ఆడుతున్న 12 గురు వ్యక్తులు, 11 సెల్ ఫోన్లు, 06 ద్విచక్ర వాహనాలు, రూ.69,250/- నగదు సీజ్ చేసి పెదకాకాని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు పోలీసులకు పట్టుబడిన వారిలో బండ్ రెడ్డి యుగంధర్ ఆలా నాగరాజు అల వాసు నేతి ఒడ్డు వెంకట స్వామి పసుపులేటి గోవింద బుడపాటి వెంకటేశ్వర్లు చిట్టేటి నాగేంద్ర గునకవరపు రామకృష్ణ పరంకంట్ల బిక్షారావు నందిగాం పృథ్వీరాజ్ పతికమూరి బ్రహ్మం ఎస్కె సైదా వలి ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



# రాష్ట్రంలో కొత్తగా 7 డయాలసిస్ కేంద్రాలు



**గుంటూరు మేజర్ న్యూస్** కిడ్నీ రోగులకు ఉపశమనం కలిగించేలా రాష్ట్రంలో అదనంగా 7 కొత్త డయాలసిస్ (రక్త శుద్ధి) కేంద్రాలను ఏర్పాటుచేయనున్నట్లు వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారంనాడు జారీ చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం జిల్లా ఎస్.కోట, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, చిత్తూరు జిల్లా పీలేరు ఏరియా ఆసుపత్రుల్లో, పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట, ఎస్పీఎస్ఆర్ జిల్లా వెంకటగిరి, బాపట్ల జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట సీహెచ్‌సీ అనువత్రుల్లో ఈ డయాలసిస్ కేంద్రాలు కొత్తగా రానున్నాయని చెప్పారు. ప్రతి కేంద్రంలో ప్రతి రోజూ మూడు సెషన్ల ద్వారా 15 మందికి చొప్పున రక్త శుద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం (పిఎంఎన్డీపీ) కింద ఏర్పాటు కానున్న ఒక్కొక్క కేంద్రంలో సుమారు రూ.75 లక్షలు విలువచేసే 3 రక్త శుద్ధి యంత్రాలు/ పరికరాలు సమకూరుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 232 కేంద్రాలు పనిచేస్తున్నాయి. రానున్న కొత్తవాటితో కలిపి వీటి సంఖ్య 239కు చేరుకుంటుంది.

**ఎస్.కోట, సీతంపేట ఆసుపత్రుల్లోని కేంద్రాలు సిద్ధం**

ఎస్.కోట, సీతంపేట ఆసుపత్రుల్లో కొత్త డయాలసిస్ కేంద్రాలు త్వరలో పనిచేయనున్నాయి. పీపీపీ విధానంలో వీటి నిర్వహణ బాధ్యతలను ఓ సంస్థకు అప్పగించారు. మిగిలిన కేంద్రాలను కూడా పీపీపీ విధానంలో నడిపేందుకు టెండర్లు పిలవాలని రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస (ఏపీఎంఎస్ఐడీసీ)ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కోరింది.

**ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు..** "ఒక్కొక్క కేంద్రంలో 5 చొప్పున ఆధునిక రక్త శుద్ధి యంత్రాలు అందుబాటులో కొస్తాయి. ప్రతి కేంద్రానికి అనుబంధంగా ప్రత్యేకంగా ఆర్వోప్లాంటు ఉంటుంది. ప్రజాప్రతినిధులు, రోగుల విజ్ఞప్తి మేరకు పైన పేర్కొన్న ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటుచేయాలని నిర్ణయించినట్లు" మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

**డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా..** రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 232లో ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు అనుబంధంగా పీపీపీ విధానంలో 173 కేంద్రాలు నడుస్తున్నాయి. వీటిల్లో 153 కేంద్రాలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో, మిగిలినవి బోధన, ఇతర ఆసుపత్రుల్లో ఉన్నాయి. వీటి ద్వారా వేలాది మంది రోగులు 10,62,008 సార్లు డయాలసిస్ చేయించుకున్నారు.

**పీఎంఎన్డీపీ ద్వారా...**(పీఎంఎన్డీపీ) ఆధ్వర్యంలో 59 డయాలసిస్ కేం ద్రాలు పనిచేస్తున్నాయి. వీటి ద్వారా కూడా అధిక సంఖ్య లో రోగులకు 4,95,186 సార్లు డయాలసిస్ జరిగింది. ఈ కేంద్రాలు జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సీహెచ్‌సీల్లో ఉన్నాయి. వైద్యుల సిఫారసు మేరకు రోగులకు సగటున నెలకు 6 నుంచి 8 సార్లు ఉచితంగా రక్తశుద్ధి చేస్తున్నారు.

**పేదల కోసం ఏటా భారీ వ్యయం** గడచిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో డయాలసిస్ చేయించుకున్న కిడ్నీ రోగుల కోసం కూటమి ప్రభుత్వం రూ.164 కోట్లు వ్యయం చేసింది. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా రూ. 110 కోట్లు, ప్రధాన మంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం కింద రూ.54 కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు పెట్టింది.

**ఎస్.కోట, సీతంపేట, భీమవరం, పీలేరు... ఇతర చోట్ల**

**గడిచిన ఆర్థిక సంవత్సరంలో కిడ్నీ రోగుల ఉచిత డయాలసిస్‌కు పెట్టిన ఖర్చు రూ. 164 కోట్లు**

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రాజుపాలెం మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, రాజుపాలెం మండలం, కొండమోడు వీరమ్మ కాలనీలో డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం మరియు అవగాహన సదస్సు, దోమల ద్వారా, నీటి కలుషితం ద్వారా, ఈగల ద్వారా, పేనుల ద్వారా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శనివారం వెక్టార్ బర్న్ వ్యాధులు అతిసార వ్యాధి పై జరిగిన అవగాహన సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, వాంతులు, విరోచనాలు, టైఫాయిడ్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు, దోమల వ్యాప్తిని అరికట్టుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు, ఇంటిలో, ఇంటి చుట్టూ ప్రక్కల వారం రోజుల పైబడిన నిల్వ ఉన్న నీటిని గుర్తించి వాటిని తొలగించాలన్నారు, ఇంటిలో, ఇంటి పరిసరాలలో నీరు నిలవ లేకుండా చూడాలన్నారు, ఇంటి ముందు మురుగు కాలవలలో చెత్తాచెదారం వేయకూడదన్నారు, మురుగునీరు ఎప్పుడు పారునట్లు చూడాలన్నారు, నిల్వ ఉన్న మురుగునీటి యందు వారానికి ఒక్కసారి కిరోసిన్ గాని, వాహనాల రిపేర్ చేసినా మడ్డి ఆయిల్ వేస్ట్ ఆయిల్ గాని చల్లితే దోమల పుట్టుకను అరికట్టవచ్చు అన్నారు, ఇంటిలో, ఇంటి పరిసరాల్లో ఉన్న పనికిరాని పాడైన తొట్లు డబ్బాలు టైర్లు కొబ్బరి చిప్పలు జాడీల్లో మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమలు ఉత్పత్తి జరుగుతాయి కాబట్టి అలాంటి వాటిలో నీటిని తొలగించాలన్నారు, వర్షాకాలంలో డయేరియా వ్యాధి పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వద్దు అన్నారు, చిన్నారుల్లో ఈ వ్యాధి లక్షణాలను గుర్తిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు, ఆహార నియమాలు చిన్నపాటి జాగ్రత్తలు ద్వారా అతిసార వ్యాధిని నియంత్రంచవచ్చు అని పేర్కొన్నారు, దోమ పుట్ట రాదు బిదోమ కుట్ట రాదు, దోమతెరలు వాడండిబిదోమ కాటు నుండి రక్షణ పొందండి, పరిసరాల పరిశుభ్రతబిఆరోగ్యానికి భద్రత, చేయి చేయి కలుపుదాంబిడెంగ్యూ వ్యాధిని అరికడదాం అని తెలియపరుస్తూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి, వ్యాధి నిరోధక శక్తి పెంచడానికి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శిరీష, ప్రియదర్శిని, రాములమ్మ, లక్ష్మీనారాయణ, ఆయుష్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంతరాయం లేని సాగు నీటి సరఫరా జరగాలి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో సాగునీటి కాలువలు పరిధిలోని పంట పొలాలకు సాగునీరు సక్రమంగా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవా రం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సాగు నీటి కాలువలు క్రింద ఉన్న తాగునీటి చెరువులను నింపుటకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. జిల్లాలోని భారీ సాగు నీటి కాలువలు కే డబ్ల్యు డెల్టా, గుంటూరు కెనాల్స్, నాగార్జున సాగర్ ప్రాజెక్టు సత్తెనపల్లి, లింగాయపాలెం బ్రాంచ్ కాలువల పరిధిలోని సాగు భూముల విస్తీర్ణం, వరదనీటి డ్రైయిన్లు వివరాలను మ్యాప్ లు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాలువల నిర్వహణ, మరమ్మత్తులు, అభివృద్ధికి మంజూరు చేసిన పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించి వేగవంతంగా పనులు పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గుంటూరు ఛానల్ అభివృద్ధి, విస్తరణ పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ ను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభించాలన్నారు. కెనాల్స్ లో పూడికతీత, నిర్వహణ పనులు సక్రమంగా జరిగేలా నిరంతరం అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటరత్నం, ఈఈ రమేష్, డ్రైయినేజ్ విభాగం డీఈ ధనలక్ష్మి, ఏఈలు పాల్గొన్నారు.

## విద్యతో పాటు అటపాటలలోనూ శ్రీచైతన్య మేటి..

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** శ్రీ చైతన్య విద్యాసంస్థలు నాణ్యమైన విద్యతో ర్యాంకులు సాధించడంతోపాటు ఆటపాటలలోను మేటి గానే నిలుస్తోందని శ్రీ చైతన్య కళాశాలల ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ ఈమని దుర్గా ప్రసాద్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. తమ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలిగి తీయడానికి ప్రత్యేకంగా శ్రద్ధ చూపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మిగిలిన కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలలకు ధీటుగా శ్రీ చైతన్య విద్యాసంస్థలలో అన్ని విభాగాలలోనూ ధీటైన శిక్షణతో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నట్లుగా ఈ సందర్భంగా ఆయన గౌరవించారు. శ్రీచైతన్య విద్యాసంస్థలు గుంటూరు లో స్థాపించి 25సంవత్సరాలు పూర్తిచేసుకుని విజయవంతంగా ముందుకు ప్రత్యేక గుర్తింపుతో ప్రయాణం చేస్తుందన్నారు. ఈ ప్రయాణంలో ఎన్నో ర్యాంకులు ఇస్తూ విద్యార్థులలోనూ క్రీడా స్ఫూర్తిని కూడా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరములో జూనియర్ ఇంటర్ చదువుతున్న ముగ్గురు విద్యార్థులు యూ సత్య సహస్ర దేవి ఈత పోటిల్లో స్టేట్ 1వ ప్లేస్ లో నిలిచినది. వై సహస్ర క్రికెట్లో అండర్ 15 లో స్టేట్ లో సెలక్ట్ అవటం, ఎ.సమంత టైక్వాండో, సిలబంలో నేషనల్ లేవల్ లో సెలక్ట్ అయింది. ఈ సెలక్ట్ అయిన విద్యార్థులను కాలేజీ ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ ఈమని దుర్గా ప్రసాద్ అభినందించారు వారికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పరు. విద్యతో పాటు ఇలాంటి క్రీడా స్ఫూరిని పొందిన విద్యార్థులు అభినందనియూలు అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ కిషోర్, క్యాంపస్స ప్రీన్సిపాల్స సుబ్బారావు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ సభ్యులను తక్షణం నియమించాలి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎస్సీ ఎస్టీ వీలైనంత మానిటరింగ్ కమిటీ సభ్యులను ప్రభుత్వం తక్షణం నియమించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ – జాషువా – పూలే – పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బి.విల్సన్ కోరారు. మంగళవారం ఉదయం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ అశుతోష్ శ్రీ వాస్తవని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.విల్సన్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో ఎస్సీ ఎస్టీ విజిల్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులను నియమించకపోవడం వల్ల దళిత గిరిజన బాధితులు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారులు విధి నిర్వహణలో పని ఒత్తిడిలో ఉండడం వలన ప్రత్యక్షంగా ఎస్సీ ఎస్టీ బాధితులను కలవలేక పోతున్నారని దీంతో కొంతమంది దళారులు ఎస్సీ, ఎస్టీ బాధితులను ప్రత్యేకించి మహిళా బాధితులను శారీరకంగా లొంగ తీసుకోవడమే కాకుండా వారి వద్ద నుంచి డబ్బు వసూలు చేస్తున్నారని విమర్శించారు. మరికొంతమంది దళారులు ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 1999 కింద కేసులను ఎఫ్ఐఆర్ నమోదు కాకుండానే బాధితులను మోసానికి గురి చేసి అగ్రకుల ఫిర్యాదుదారుల దగ్గర నుంచి డబ్బులు దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. దీంతో ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 1989 కింద నమోదయ్యే కేసులు ఎఫ్ఐఆర్ దశలోనే ఆగిపోయి చట్టం నిర్వీర్యమవుతొందని వివరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ను కలిసిన వారిలో లిటరేచర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ మూకిరి సుధ, సామాజిక కార్యకర్త దాసరి ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు.

# శవాలను రాజకీయం చేయొద్దు :నాగ శ్రీను రాయల్



**వినుకొండ మేజర్ న్యూస్:** చనిపోయిన ప్రతి ఒక్క విషయాలను రాజకీయ రంగు పులుముతున్నారని వినుకొండ నియోజకవర్గం జనసేన సమన్వయకర్త నాగ శీను రాయల్ అన్నారు. లక్ష్మీ నాయుడు హత్యను రాజకీయం చేయొద్దని ఆయన కోరారు.పవన్ కళ్యాణ్ ఒక కులానికి ఉప ముఖ్యమంత్రి కాదని రాష్ట్ర మొత్తానికి ఉపమక్య మంత్రిగా ఉన్నారని తెలిపిన ఆయన ఆయనపై విమర్శలు చేస్తే సహించబోమని తెలిపారు. కొందరు వైసిపి కుల కాపు నాయకులు పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసే స్థాయి లేకున్నప్పటికీ పార్టీలు మారి నమ్ముకున్న వారికి ద్రోహం చేసే వంగవీటి నరేంద్ర అనే వ్యక్తి ఫుల్ రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వంగవీటి మోహన్రంగా నే చంపిన సమయంలో దూరంగా ఉండి పిఆర్పీల చేరి మరో పార్టీలకు కోవట్లుగా ఉన్న కారణంగా అతనిని బయటికి పంపించిన సంఘటనలను ప్రజలు మర్చిపోలేదని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో, ప్రతి ఒక్క దానిని కుల రాజకీయాలు చేస్తూ, ప్రతి ఒక్క అంశాన్ని, కాపులకు అంటగట్టి వారిని కించపరిచే విధంగా చేస్తున్న నరేంద్రను, ప్రజలు నమ్మేస్థితులు లేరని, మరొకసారి ఇటువంటి అసత్యారోపణ చేస్తే సహించబమని హెచ్చరించారు. వంగవీటి రాధాకృష్ణను టిడిపిలోకి ఎందుకు వెళ్ళావని ప్రశ్నించే అర్హత హక్కు నరేంద్రకు లేదని, వంగవీటి మోహన రంగను పాము లాంటివాడు అని సంబోధించిన నరేంద్రకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని నాకు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని కాపులందరూ కలిసి ఉండే విధంగా కృషి చేయాలని రాళ్లపాడు లో లక్ష్మీ నాయుడు హత్యకు సంఘీభావంగా వారి కుటుంబానికి రాష్ట్ర కాపు నాయకులు మద్దతుగా నిలబడి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి వారి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా కృషి చేశారు. మద్దతు నిలబడడమే కాకుండా వారి కుటుంబానికి జనసేన పార్టీ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ 5లక్షల రూపాయలు విరాళం అందచేశారు, వారితో పాటు యడం బాలాజీ 2లక్షల రూపాయలు, బీసీవై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ 2లక్షల రూపాయలు అందచేశారు, అదేవిదంగా గాయపడిన వారికి గుంటూరు ఉదయ్ హాస్పిటల్ వారు పూర్తిగా ఉచిత వైద్య సేవ అందించుటకు ముందుకు రావడం జరిగింది. ఈ ఘటన గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇద్దరు మంత్రులు ఎంఎల్ఏ లతో ఒక కమిటీ వేసి ఘటన కు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి అని ఆదేశించడం జరిగింది. ఈ ఘటన కు కారణం అయిన హరిచంద్ర ప్రసాద్ అనే ఉన్మాది నీ పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ ఘటన ను కొంతమంది వ్యక్తులు కులాల మధ్య చిచ్చుల చిత్రీకరించాలని చూశారు. వారికి కనీస విలువలు ఉన్న వాళ్ళు ఆ విధముగా వ్యవహరించారు. ఈ ఉదంతాన్ని కొంతమంది వైసీపీ ఉన్మాదులు మా పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కి ఆపాదించి ఆయన పైన విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా వంగవీటి నరేంద్ర అనే ఒక సైకో పవన్ కళ్యాణ్ పైన విమర్శలు చేస్తున్నాడు. నరేంద్ర నిన్ను ఆ ఇంటి పేరుతో పిలవాలి అంటేనే మాకు నోరు రావడం లేదు. కార్యక్రమంలో అడపాల అనిల్ ,ఎర్రబోతుల రామకృష్ణ ,తిరుమల శెట్టి ఏడుకొండలు ,జనసేన నాయకులు ,కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఆస్తి వివాదం, తండ్రి అంత్యక్రియలకు కన్నబిడ్డల నిరాకరణ!



**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** మండలంలోని పాత సొలస గ్రామంలో అత్యంత అమానవీయ ఘటన చోటు చేసుకుంది. ఆస్తి పంపకాల విషయంలో తలెత్తిన వివాదం కారణంగా, సొంత బిడ్డలే తండ్రి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించడానికి నిరాకరించారు. గ్రామానికి చెందిన 80 ఏళ్ల గువ్వల ఆంజనేయులు అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మరణించారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తండ్రి మరణ వార్త తెలుసుకున్న పిల్లలు, ఆయన సంపాదించిన 20 ఎకరాల పొలం పంపకాలు తేలితేనే దహన సంస్కారాలు నిర్వహిస్తామని భీష్మించుకున్నారు.దీంతో, మృతుడి దేహం మూడు రోజులుగా ఇంటి వద్దే ఉండిపోయింది. గ్రామ పెద్దలు, పోలీసులు జోక్యం చేసుకుని, అంత్యక్రియలు నిర్వహించాలని నచ్చజెప్పి అంత్యక్రియల కార్యక్రమం పూర్తిచేయించారు. ఆస్తి పంపకాల విషయంలో మొండి వైఖరిని వీడకుండా కన్నబిడ్డలు నిరాకరించడం స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.

## జిల్లా ఆర్టీసీ నుండి కార్తీకమాసం ప్రత్యేక యాత్ర సేవలు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఆర్టీసీ కార్తీకమాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం పంచరామ క్షేత్రాలు, మహానంది, యాగంటి, శ్రీశైలం ఇతర ప్రముఖ శైవ క్షేత్రాలకు ప్రత్యేక యాత్ర బస్సు సేవలను ఏర్పాటు చేసింది. జిల్లా పరిధిలోని 6 డిపోల నుండి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులతో ఈ సేవలు నడపబడుతున్నాయి. ఈ బస్సులలో శుభ్రమైన సీటింగ్, ఆన్‌లైన్ రిజర్వేషన్, సురక్షిత ప్రయాణ వాతావరణం వంటి సౌకర్యాలు కల్పించబడ్డాయి. ప్రతి కార్తీక సోమవారం పంచరామ క్షేత్రాల దర్శనానికి ఆదివారం సాయంత్రం అన్ని డిపోల నుండి బస్సులు అందుబాటులో ఉంటాయి. అదేవిధంగా, కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచలం క్షేత్ర దర్శనం కోసం కాణిపాకం, అలమేలుమంగాపురం, శ్రీకాళహస్తి, శ్రీనగర్ గోల్డెన్ టెంపుల్ (కంచి)లకు ప్రత్యేక బస్సు సేవలు నడపబడతాయి. శబరిమల యాత్రికుల కోసం స్పెషల్ హైర్ పద్ధతిలో అందుబాటు ధరలలో బస్సులు ఏర్పాటు చేయబడతాయి. భక్తులు సమీప బస్ స్టేషన్లలో రిజర్వేషన్ సౌకర్యాన్ని వినియోగించుకొని, ఈ ప్రత్యేక యాత్ర బస్సుల ద్వారా సురక్షితంగా శైవ క్షేత్రాలను దర్శించుకోవాలని పల్నాడు జిల్లా ప్రజా రవాణా అధికారి సూచించారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిద్దాం

**పెదకాకాని మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు మానుకోవాలని పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడియాల మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం పెదకాకాని మండలం పెదకాకాని గ్రామం పాతూరు లోని ఎస్టీ కాలనీలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ సారధ్యంలో నిర్వహించినట్లు తెలిపారు కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు తాడిపోయిన వేణుగోపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు సుంకర కృష్ణారెడ్డి, మండల బూత్ కమిటీ అధ్యక్షులు సుంకర నర్సిరెడ్డి, వైసిపి నాయకులు యడ్లపల్లి రమేశ్, వాసిమల్ల నాగేశ్వరరావు, ఉసత్తి నాగేంద్రం, మేడ సాంబశివరావు పాల్గొన్నారు.

# బంగారం చోరీ ముఠా అరెస్ట్, రూ.7 లక్షల స్వాధీనం





**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** తవ్వకాల్లో దొరికిందని చెప్పి నకిలీ బంగారం విక్రయిస్తూ అమాయకులను మోసం చేస్తున్న కర్ణాటక ముఠాపై గుంటూరు పోలీసులు ముసుగు దెబ్బ కొట్టారు. వేగవంతమైన విచారణ, సాంకేతిక ఆధారాలతో ముఠాలోని ఇద్దరిని అరెస్ట్ చేసి రూ.7 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లాకు చెందిన ఐదుగురు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి గుంటూరులోని కొరిటపాడు ప్రాంతానికి చెందిన దంపతులకు రాంగ్ కాల్ చేసి తవ్వకాల్లో బంగారం దొరికింది తక్కువ ధరకు అమ్ముతాం అని నమ్మించారు. వారితో ఒక నెల రోజులపాటు మాట్లాడి నమ్మకాన్ని పొందిన నిందితులు మొదట చిన్న బంగారు ముక్కను చూపించి నమ్మించి, చివరగా రాగి జింక్ మిశ్రమంతో చేసిన నకిలీ బంగారు ముక్కలను ఇచ్చి రూ.12 లక్షలు తీసుకొని పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు అరండల్ పేట సీఐ ఆరోగ్యరాజు, ఎస్ఐ సుబ్బారావు బృందం వెస్ట్ డీఎస్పీ అరవింద్ పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో నిందితుల కదలికలను గమనించిన పోలీసులు, గుంటూరుకే చెందిన మరో దంపతిని మోసం చేయడానికి వస్తున్న ఇద్దరిని నల్లపాడు హౌసింగ్ బోర్డ్ వద్ద పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.7 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు ఈ ముఠాలో ఉన్నట్లు బయటపడింది. మిగిలిన ముగ్గురి కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ విజయవంతమైన ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ ఆరోగ్యరాజు, ఎస్ఐ సుబ్బారావు, కానిస్టేబుళ్లు డేవిడ్, ఉమామహేశ్వరరావులను వెస్ట్ డీఎస్పీ అరవింద్ ప్రశంసించారు.

# రాష్ట్ర సి ఎం డి ఎఫ్ మహిళా అధ్యక్షురాలుగా నూతక్కి కృష్ణ రేఖ ఎన్నిక



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** సి ఎం డి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దిశెట్టి అజయ్ బాబు, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సాధనాల రాజాజీ లు నూతక్క కృష్ణ రేఖను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా నియమించారు. కార్యక్రమంలో క్రిస్టియన్ ముస్లిం దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి జ్యాధికారం వైపు సీఎం డి ఎఫ్ ముందుకెళ్లాలని, ఆలోచన శక్తితో ఈ సంస్థను స్థాపించడం జరిగిందని, దాని ద్వారా ఉభయ రాష్ట్రాల్లో, గ్రామ స్థాయి నుండి కమిటీలు వేసి, సీఎండీఎఫ్ ను బలోపేతం చేసి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో ఉన్నట్లు వస్తాపక అధ్యక్షులు తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రెసిడెంట్ మట్టి ప్రసాద్ ముస్లిం మైనార్టీ నాయకులు యూసఫ్, మాజీ మేయర్ సిరిపురపు గ్రిటన్, కాంగ్రెస్ సుధాకర్ క్రిస్టియన్ వెల్ఫేర్ ప్రొడక్షన్స్ ఫోరం అధ్యక్షులు పాస్టర్ పాతూరి సహదేవ్, ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి కారుమంచి రామారావు, మాచర్ల ఏసోబు, నాయకులు పాల్గొన్నారు.

# నీటి పథకాల వివరాలు సమర్పించాలి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో రక్షిత నీటి పథకాల వివరాలను పూర్తి స్థాయిలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సంబంధిత అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, డి.ఆర్.డి.ఏ కార్యక్రమాలపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మంగళవారం సమీక్షించారు. ప్రతి నీటి పథకం వసతులు, ఫిల్టర్ రకము, ఎన్ని ఆవాసాలకు సరఫరా చేస్తున్నది, పథకం వివరాలను సవివరంగా సమర్పించాలన్నారు. జిల్లాలో ఉన్న 234 నీటి పథకాల వారీగా డేటాను అందించాలని చెప్పారు. నీటి పథకాలు శుభ్రపరిచిన తేదీలు, శుభ్రపరిచే విధానాన్ని కూడా పొందుపరచాలని పేర్కొన్నారు. పరిశుభ్రమైన గ్రామాలు లక్ష్యంగా గ్రామ పంచాయతీలు పనిచేయాలని ఆదేశించారు. చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాలు మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. డి.ఆర్.డి.ఏ క్రింద బ్యాంక్ లింకేజి, ఉన్నతి విభాగాలలో ప్రగతి రావాలన్నారు. నూతన యూనిట్లను నెలకొల్పడంలో దృష్టి కేంద్రీకరించా లని, మహిళలను పారిశ్రామిక రంగంలో ముందంజ వేయుటకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్ మాట్లాడుతూ జిల్లాలో చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాలు 216 ఉండగా వాటిలో 214 కేంద్రాలు పని చేస్తున్నాయని చెప్పారు. జిల్లాలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లను ఆరు ప్రదేశాల్లో పెట్టుటకు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి మాట్లాడుతూ జీవనోపాధులపై ఎక్కువ దృష్టి సారిస్తున్నామన్నారు. కొన్ని రైల్వే స్టేషన్ లలో దుకాణాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. పొన్నూరులో చిరు ధాన్యాల క్లస్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. తాడికొండ ప్రాంతంలో పచ్చళ్ళ తయారీకి కామన్ ఫెసిలిటీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. మునగ పంటను ఐదు ప్రాంతాల్లో సాగు చేయుటకు కార్యాచరణ రూపొందించామని చెప్పారు. ఈ సమావేశంలో డివిజనల్ అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యాగంటిలో కార్తీక మాసం సన్నాహక ఏర్పాట్లపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్ష

**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** కార్తీక మాసం పురస్కరించుకుని ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి వారి ఆలయంలో జరుగుతున్న సన్నాహక ఏర్పాట్లపై రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి సమీక్ష సమావేశం. యాగంటిలో జరుగుతున్న ఏర్పాట్లపై నేడు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి. బుధవారం నుంచి కార్తీక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో యాగంటికి పెద్ద ఎత్తున జిల్లా నలుమూలల నుంచి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు, పటిష్టమైన పోలీస్ భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం. భక్తులు తాగునీటి కోసం ఇబ్బంది పడకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం విషయంలో సీరియస్ గా తీసుకుని పనిచేయాలని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులకు సూచించిన మంత్రి. కార్తీక పౌర్ణమి వంటి పుణ్య దినాలలో ఆలయానికి భక్తుల ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ఆ సమయంలో టోల్ గేట్ ఫీజును రద్దు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం. యాగంటిలో జరుగుతున్న ఏర్పాట్లపై నేడు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి. బుధవారం నుంచి కార్తీక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో యాగంటికి పెద్ద ఎత్తున జిల్లా నలుమూలల నుంచి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు, పటిష్టమైన పోలీస్ భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం. భక్తులు తాగునీటి కోసం ఇబ్బంది పడకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం విషయంలో సీరియస్ గా తీసుకుని పనిచేయాలని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులకు సూచించిన మంత్రి. కార్తీక పౌర్ణమి వంటి పుణ్య దినాలలో ఆలయానికి భక్తుల ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ఆ సమయంలో టోల్ గేట్ ఫీజును రద్దు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం. ఆలయానికి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, అదనపు ఆర్టీసీ సర్వీసులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించిన మంత్రి. ఆలయంలో విద్యుత్ అంతరాయం లేకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశం. అలాగే ఇతర రాష్ట్రాల నుంచి యాగంటికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు చేపట్టాలని సూచించిన మంత్రి. క్యూలైన్లలో రద్దీకి ఆస్కారం లేకుండా త్వరితగతిన భక్తులకు దర్శనం అందించడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సలహాలు, సూచనలు చేసిన మంత్రి. ఆలయ పరిసరాల్లో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు ఎమర్జెన్సీ అంబులెన్స్ కూడా సిద్ధం చేసి ఉంచాలని ఆదేశించిన మంత్రి.

# ఫెన్సింగ్ క్రీడలో ముప్పాళ్ళ విద్యార్థుల కత్తియుద్ధ ప్రతిభ



**ఈపూరు మేజర్ న్యూస్ :** ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థులు ఫెన్సింగ్ (కత్తియుద్ధం) క్రీడలో ప్రతిభ కనబరచి కళాశాలకు గర్వకారణమయ్యారు. అక్టోబర్ 18న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్ కళాశాలల ఫెన్సింగ్ పోటీల్లో బి.పి.ఈడి విద్యార్థి బి. సాయి కిరణ్ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థిని జి. సభిత అద్భుత ప్రదర్శన కనబర్చారు. వీరిద్దరూ రాబోయే నవంబర్ 1వ తేదీన అమృతసర్‌లోని గురు నానక్ దేవ్ విశ్వవిద్యాలయంలో జరిగే జాతీయ స్థాయి విశ్వవిద్యాలయ ఫెన్సింగ్ పోటీలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టు తరఫున ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు మాట్లాడుతూ, **"ఫెన్సింగ్ క్రీడ శారీరక చురుకుతనంతో పాటు మేధో కుశలతను పెంపొందించే ఆట. ప్రత్యర్థిపై దాడి చేయడం, రక్షించుకోవడం రెండూ సమయపాలనతో కూడిన వ్యూహాత్మక నైపుణ్యాలు కావాలి,"** అన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, పోటీల్లో 15 పాయింట్లు సాధించినవారు విజేతలుగా నిలుస్తారు. ఎలక్ట్రానిక్ ఫిస్ట్ పరికరాల ద్వారా దాడుల నిజమైన స్పర్శను గుర్తించి పాయింట్లు నిర్ణయిస్తారు. భారత తొలి మహిళా ఫెన్సర్, ఏషియన్ గేమ్స్ కాంస్య పతక విజేత సీఏ భవానీదేవి స్ఫూర్తిగా యౌవనులు ఈ క్రీడలో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. "మన విద్యార్థులు క్రమశిక్షణతో, కృషితో ముందుకు సాగితే అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం అసాధ్యమేమీ కాదు," అన్నారు.



ఈ విజయంలో భాగస్వాములైన విద్యార్థులను కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, ఉపాధ్యాయులు ఆర్. బలరాం నాయక్, సిహెచ్. అరవింద్ బాబు, కె. సాయి ప్రసాద్, ఈ. దాసు తదితరులు అభినందించారు. కళాశాల ప్రతినిధులు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, నైతిక విలువలతో కూడిన వ్యక్తిత్వ వికాసం జరుగుతుందని పేర్కొన్నారు. ఫెన్సింగ్ వంటి ప్రత్యేక క్రీడల ద్వారా విద్యార్థుల ఆత్మవిశ్వాసం మరియు క్రమశిక్షణ మరింత పెరుగుతాయని వారు అభిప్రాయపడ్డారు.

# ఏపీకి ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ రాకతో గ్లోబల్ కనెక్టివిటీ హబ్ గా విశాఖ

**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** ఏపీకి ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ రాకతో గ్లోబల్ కనెక్టివిటీ హబ్ గా మారనున్న విశాఖ: మంత్రి కందుల దుర్గేష్. తద్వారా ఐటీతో పాటు ఇతర రంగాల్లోనూ వృద్ధికి, ఉపాధికి విస్తృత అవకాశాలు: మంత్రి దుర్గేష్. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు ప్రత్యేక దృష్టి సారించి ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ ను ఏపీకి తీసుకొచ్చారు: మంత్రి దుర్గేష్. ఏఐ హబ్, డేటా సెంటర్ ఐటీ రంగంలో ఏపీని శరవేగంగా దూసుకెళ్లేందుకు దోహదపడున్నాయి: మంత్రి దుర్గేష్. రాష్ట్ర ఐటీ రంగాన్ని మలుపుతిప్పే గేమ్ ఛేంజర్ గా నిలవనున్న ఈ డేటా సెంటర్ 12 దేశాలకు అనుసంధానం చేయబడుతుంది: మంత్రి దుర్గేష్. ఇది డేటా స్టోరేజీతో పాటు కృత్రిమ మేధా ఆధారిత అప్లికేషన్స్ ను ప్రాసెస్ చేసేందుకు అవసరమైన కంప్యూటింగ్ సదుపాయాల్ని సమకూర్చనుంది: మంత్రి దుర్గేష్. రాబోయే రోజుల్లో డేటా సెంటర్ కు అనుబంధంగా ఏర్పాటయ్యే కంపెనీలతో పరోక్షంగా లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం: మంత్రి దుర్గేష్.